
చట్టం, కేవలం శిక్షల్నీ, నేరాల సూత్రాల్నీ నిర్ణయించే నిర్జీవమైందికాదు. ప్రజల కష్టసుఖాలను గమనించే సానుభూతీ, స్పందనా, అవసరమైతే మార్పుకు అనుకూలించే గుణమూ చట్టానికుంటుందని నిరూపించే సంఘటనే ఈ కథ!



# ఆయన చెయ్యని ఆఖరివాదన

మద్రిభట్ల నరసింగరావు

'ఇలా మునుపు ఎప్పుడయినా, ఎక్కడయినా జరిగిందా?' అన్న ప్రశ్నని మేం లాయర్లం కోర్టులలో అనేక సందర్భాలలో ఎదుర్కోవలసి వస్తుంది. అందుచేత లా పుస్తకాలని చదివి ఊరుకోక తరుచు ప్రిసిడెంట్స్‌ని వెతికి పరిశీలిస్తూ వుండాలి మేం.

ఈ పని ముఖ్యంగా నాకు చాలా ఇష్టం. ఏనాటివో కథలూ, గాథలూ తవ్వి తీస్తున్నట్టు వుంటుంది.

ఒకసారి ఇలాటి పనిలో వుండగా ఎక్కడో రైల్వే న్యాయస్థానంలో నడిచిన ఒక కేసు విచారణకి సంబంధించిన కాగితాలలో మా అమ్మ పేరు కనబడితే ఆ ప్రొసీడింగ్స్‌ని గబగబ తిరగవేసేను.


అది ఒక స్టేషన్ మాస్టర్ మీద నడిచిన దర్యాప్తు కేసు. కేసుకి కారణమైన ఫిర్యాదు చేసిన మా అమ్మ అప్పుడు కుమారి సరోజినీదేవి. ఇంకా బియ్యే విద్యార్థిని.

ఆ స్టేషన్ మాస్టరుగారు ఇప్పుడు మా పితామహులే. సీతాపతిగారు.

అయితే ఈ కేసు సంగతి మా అమ్మగాని, నానగారు గాని నా కెందుకు చెప్పలేదు చెప్మా?

ఈ బంధుత్వం కలిసినదే ఆ సంఘటన వల్లట. తరువాత సిగ్గువల్ల దీని సంగతి ఎక్కడా అనొద్దని అమ్మ నాన్నగారితో అందిట.

"నీకిప్పుడు అదే దొరికిందీ?" అన్నార నాన్నగారు నవ్వుతూ. పౌర బాధ్యతని నిర్వర్తించాలనే సదుద్దేశంతో ఫిర్యాద చేసింది మీ అమ్మ అప్పుడు. మీ తాతగార



తన 50 వ జన్మదిన సందర్భంగా "చింతామణి" లో ఒకటవ సుబ్బిశెట్టి పాత్రధారియైన శ్రీ మాడాను సన్మానిస్తున్న రెండవ సుబ్బిశెట్టి పాత్రధారి శ్రీ రాచపూటి నరశింహులు శెట్టి (నెల్లూరు)


గొప్ప కాంగ్రెసువాది అయినందుకూ సరోజినీనాయుడు పేరు మీ అమ్మకి పెట్టినందుకూ ఆదర్శాల వాసత్వం రాకుండా పోలేదు మీ అమ్మకి. మీ అమ్మ పోలికే నీకూ వొచ్చి నువ్వు ఇంత లాయరువి అయేవు.

అమ్మ అనుమతిలో నేను ఆ ప్రొసీడింగ్సు చదవడం మొదలుపెట్టేను.

ఒకానొక స్టేషన్‌లోని ఫిర్యాదుల పుస్తకంలో మా అమ్మ రాసిన ఫిర్యాదు భాగపు నకలూ, ఆ డివిజనుకు చెందిన రైళ్ళ రాకపోకల పర్యవేక్షణాధికారి పేర ఆవిడ రాసిన అర్జీ నకలూ వున్నాయి ఆ కాగితాలలో.

ముందు వాటిని చదివేను.

తర్వాత ఉభయపక్షాల వాదనలూ,



న్యాయమూర్తి తీర్పు నివేదిక అన్నీ చదివేను.

అమ్మ కొన్ని సంగతులు చెప్పింది.

* * *

అది ఒక జంక్షన్ స్టేషను సాయంకాలం నాలుగు దగ్గరవుతుంది ఎగువనించి వస్తున్న మా అమ్మ రైలు కిటికీలోనించి బయటికి చూసింది. అవతల మూడో ప్లాట్‌ఫారంనుంచి తను మారి వెళ్ళవలసిన రైలు అప్పుడే సన్నగా జారుకుంటూండడం కనిపించింది.

ఈ రైలు దాటిపోతే మళ్ళీ తెల్లవారు ఝాము మూడు గంటలదాకా బండే లేదు. పదకొండు గంటలపైన. అందులో రాత్రి పూట. గడపాలి. అది శీతాకాలం.

చాలా బాధ కలిగింది అమ్మకి.

తన బండిలోనే ఇంకా ముందుకు వెళ్ళవలసిన వాళ్ళనీ, ఇక్కడ దిగిపోయి వూళ్ళోకి వెళ్ళిపో గలిగిన వాళ్ళనీ చూస్తూంటే, వాళ్ళంతా చాలా అదృష్టవంతులలా కనిపించేరు ఆవిడకి.

ముందు కూలివాడిని ఆశ్రయించింది. అప్పటో అతను ఆవిడకి సాటమానవుడిలా కనిపించేడు.

కాని అతను మొగట్లో అలా ప్రవర్తిస్తేగా.

మా అమ్మ పెట్టె, బెడ్డింగూ మొదట మొదటి ప్లాట్‌ఫారం మీదే దించేసి ఆవిడవైపయినా చూడకుండా ఎటో వెళ్ళిపోయేడు.

మా అమ్మ లేచి వెళ్ళి ఓవర్ బ్రిడ్జి దాటి మొదటి ప్లాట్‌ఫారం మీదకి వెళ్ళింది

"ఫిర్యాదుల పుస్తకం స్టేషన్‌మాష్టరు గారి దగ్గర ఉంటుంది. కావలిస్తే ఆయనని అడగవచ్చును" అన్న బోర్డు చదివింది.

"ఇంకేదీ లేకపోయినా నువ్వైనా ఉన్నావా తల్లీ ఈ స్టేషన్లో?" అంది మా అమ్మ స్వగతంగా

స్టేషను మాస్టరు గదిలోకి వెళ్ళింది. అక్కడ ముగ్గురు మొగవాళ్ళున్నారు. ఒకాయన పెదవాడు. ఇద్దరు యువకులు.

"ఏం అమ్మా?" అన్నాడు ఆ పెద్దాయన.

"కంప్లెయింట్స్ బుక్ కోసం...." అని ఎవరిని అడగాలో తెలియడం లేదన్నట్టు నిలబడింది.

"ఇవ్వమంటారా?" అన్నాడు ఒక యువకుడు.

"ఇవ్వండి పోనీ." అన్నాడు పెద్దాయన.

అతను రాత్రి డ్యూటీలోవున్న అసిస్టెంటు స్టేషను మాస్టరు ఆయన డ్యూటీ చేసి ఇంత ఇంటికి వెళ్ళవలసివున్న స్టేషను

మాస్టరు. ఆ మరో యువకుడు ఆయన కొడుకుట.

"ఫలానా రైలు స్టేషన్‌లోకి వస్తూ వుండగా దానికి జంక్షనవలసిన ఫలానా రైలు వెళ్ళిపోయింది ఇవాళ. ఇలా ఆ రెండో రైలుని వదలటం అన్యాయం. అని రాసింది ఆ పుస్తకంలో మా అమ్మ.

వాళ్ళు కాస్త బాధపడుతూనే దాన్ని చదివేరు.

పట్టాలు దాటి తన చోట్లోకి వచ్చింది మా అమ్మ. ఆవిడకి ఇంకా తృప్తి కలగలేదు పెట్టె తెరచి నోట్‌బుక్కు తీసింది. అందులో ఒక అర్జీరాసి ఆ కాగితాన్ని జాగ్రత్తగా చింపిండి. మళ్ళీ వెళ్ళింది.

వాళ్ళింకా మాట్లాడుకుంటూనే వున్నారు. ఆ ఫిర్యాదు గురించే అని తెలుస్తూనే వుంది.

"ఏం అమ్మా మళ్ళీ వచ్చేరు?" అన్నాడు ఆ పెద్దాయన.

"ఈ పిటీషన కూడా తీసుకోవాలండి."

"వేరే పిటీషన్ ఎందుకమ్మా? ఇందులో రాసేరుకదా?"

ఎస్. ఎమ్. ఎలాగయినా నెమ్మదయినవాడు. ఆయన మెత్తదనం అంత నచ్చలేదు ఏ. ఎస్. ఎమ్‌కి

"ఆ బుక్కు పెట్టినది ఎందుకు, పిటిషన్లు అవీ విడిగా తీసుకోకూడదనేగా?" అన్నాడతను.

ఈ రైలు తప్పిపోవడంవల్ల ప్రజలు పడే బాధలన్నీ ఆ పుస్తకంలో వివరంగా రాయనిస్తారా?" అంది మా అమ్మ కాస కోపంగా.

"పుస్తకం పెడితే పిటిషన్ తీసుకోకూడదని ఎక్కడుంది?" అని ఏ. ఎస్. ఎమ్.తో అన్నాడు స్టేషను మాస్టరు గారబ్బాయి. "తీసుకోండి నాన్నగారూ" అని తండ్రితో అన్నాడు.

కొడుకు మాట తీసెయ్యలేక తీసుకున్నట్టు ఆ ఆర్జీని తీసుకున్నాడు ఎస్. ఎమ్.

ఒకరి మంచితనం ఒకరిని ఆకట్టుకోవడంవల్ల మా అమ్మా, నాన్నగారూ జీవితంలో సహచరులయేరని నాకెప్పుడో తెలుసు కాని అది ఏ సందర్భంలోనో ఈ కాగితాల ద్వారా తెలిసింది.

విడిగా ఆర్జీ ఇచ్చినట్టు కూడా రాస్తుంది పుస్తకంలో మా అమ్మ. అది మా నాన్నగారి సలహామీద చేసిన పనేనుట. రాళ్ళూ, ఇనుముతో కూడిన ఆ స్టేషనులో ఆపాటి మనిషి మంచితనమూ కనబడేటప్పటికి పొంగిపోయింది ఆవిడ.

(తర్వాతకూడా పని చేసేరు మానాన్నగారు. ఈ కేసు జరగడానికి ఆయన కొంత కారకులు)

## గా థా వ ళి :

# కనబడుటలేదు

కాబోయే మంత్రి అధికారమందున్న కానీ ఎక్కడో పోయిన ప్రభుత్వాన్ని వెదకి వెదకి అలిసిపోయాడు. అప్పుడాయన అన్ని దినపత్రికల్లో యిలా ప్రకటన చేశాడు–

"మా (మన) ప్రభుత్వం వయస్సు సుమారు 24, 25 సంవత్సరాలు రంగు పైటకు హంసలా తెల్లగా వుంటుంది. కానీ. లోపల మాత్రం నలుపు రంగు, ఖద్దరు బట్టలు వేసుకొని మూడు మాసాలనుంచీ కనిపించటంలేదు.



ప్రభుత్వం గురించి తెలుసుకోవాలంటే మిగతా వివరాలు యిలా వున్నాయి - అది కుంటిది, గుడ్డిది. కానీ రాత్రి మాత్రం దానికి కొంచెం కొంచెం కనిపిస్తుంది. కుడిచేతిలో జాతివాదం, ఎడమ చేతిలో భ్రాతృవాదం గుర్తులు కలిగిఉంది. నవ్వితే ఒక్కొక్కసారి సమాజవాదం కుయ్‌.... కుయ్‌.... మంటుంది. ఆవులింత తీసేటపుడు నోటిలో 'గరీబీహటావో' బోర్డు స్పష్టంగా కనిపిస్తోంది. ఎవరికయినా దొరికితే దయచేసి ఈ క్రింది చిరునామాకు క్షేమంగా, జాగ్రత్తగా అందజేయగలరు. సముంజసముగు రానుపోను ఖర్చులే కాకుండా పి. ఏ. ఉద్యోగం దొరికే అవకాశం కూడా వుంది.

మూలం : ఉపేంద్ర దోషి

అనువాదం : కొలిపు కూర్మావతారం

తిరిగి తనపెట్టె బెడ్డింగు దగ్గరికి వచ్చింది మా అమ్మ.

పొద్దుపోతోంది. బ్యాడ్మింటన్ ఆట నీడగా కనబడుతోంది. చలి ప్రారంభించింది.

మా అమ్మ చేసిన పనికి సాటి ప్రయాణీకులు సంతోషించేరు.

ఆ నడివయస్కుడు వూళ్ళోంచి చక్రకేళీ, అరటిపళ్ళు తెచ్చేడు.

గేంగు కూలి మంచి నీళ్ళు తెచ్చేడు.

రైల్వే కూలీ వచ్చి "ఏమయినా కావాలా అమ్మాయిగారూ?" అని కనుక్కున్నాడు.

మామ్మగారు తమ ఫలహారాలలో వంతు తీసుకోమంది.

* * *

సరిగా ఇదే అంశంతో కోర్టులో వాదనని ప్రారంభించేడుట మా తాతగారి తరపు న్యాయవాది లేక డిఫెన్సు లాయరు.

"మీరు ఈ ఫిర్యాదు చేసినందుకు మీతోటి ప్రయాణీకులు సంతోషించేరా?" అని అడిగేడాయన మా అమ్మని.

"అవును సంతోషించేరు." అంది మా అమ్మ.

"వారు అప్పుడు మీపట్ల ఏమైనా సానుభూతి కనబరిచేరా?"

మా అమ్మ ఖచ్చి అమాయకురాలు. వాళ్ళని ఎంతో ప్రశంసించింది.

"మరి మీకు కలిగిన అసౌకర్యం ఈ విధంగా పోయినట్టు భావించి మీరు సంతోషించి ఈ ఫిర్యాదుని ఉపసంహరించుకోకూడదా?"

తెల్లబోయి చూసింది మా అమ్మ.

ప్రాసిక్యూషన్ తరపు న్యాయవాది లేక ప్రాసిక్యూటర్ లేచి నిలబడి "నేను దీనికి అభ్యంతరం తెలియజేస్తున్నాను" అన్నాడు. "అది ఏ సమస్యని పరిష్కరిస్తుంది?" అని అడిగేడు నవ్వుతూ.

అసలు ఆయన ఈ కేసుపట్ల ఎక్కువ ఆసక్తి చూపిస్తున్న వాడయినందువల్లనే మా అమ్మ కోర్టుకి రావలసివచ్చింది.

ఆవిడని న్యాయస్థానం సగౌరవంగా ఆహ్వానించింది– అంటే ఖర్చులిస్తోంది.

మా అమ్మతో వాళ్ళ నాన్నగారు కూడా వొచ్చేరు. ఖద్దరు బట్టల్లో కాశీనాధుని వారిలా ఉంటారాయన.

"పోనీ అడగనివ్వండి. ఆవిడకి ఇష్టం లేకపోతే మానేస్తారు." అన్నారు జడ్జీగారు.

మా అమ్మ వెంటనే "నా కిష్టంలేదండీ" అంది.

ప్రాసిక్యూటరు మా అమ్మ రాసిన అర్జీని ఒకసారి పైకి చదివి "ఇందులో

# తెల్ల మచ్చలు

మా స్వస్తికా బూటి తెల్లమచ్చరంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును

## తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేశ్‌రంజన్' ఆయుర్వేదిక్ పెంటడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న సొమ్ము వాపసు. ధర రు. 12/-.

SHYAM AYURVED BHAVAN (S.5)
P. O. Katri Sarai (Gaya)



# స్వయం సంరక్షణ

(లైసెన్సు అవసరంలేదు)

ఫోల్డింగ్ ఆటోమాటిక్ 50 గుళ్ళ పిస్టల్ దొంగలు మరియు క్రూరమృగముల బారినుండి మిమ్ములను రక్షిస్తుంది. మిరుమిట్లు గొలిపే మంట ప్రమాదకరమైన అతి శబ్దం వస్తుంది.




స్పెషలుగు గన్ విలువ రు 60/- మాత్రమే లెదర్ కేసు మరియు 100 గుళ్ళు ఉచితం పోస్టేజి రు. 7/- అదనం. అదనపు ప్రతి వంద గుళ్ళు రు. 5/-.

GUN METAL (INDIA) (39)
Mahabir Ganj, Aligarh (UP).


రాసిన వాటినన్నింటిని మీరు ధృవపరుస్తారా?" అని అడిగేడు.

"ఆఁ."

"ఇంకా ఏమైనా చెబుతారా?"

మా అమ్మ అదివరకే ఇంకా ఆ అర్జీలో రాసి వుండవలసిన విషయాల గురించి ఆలోచించింది.

"ఆఁ. స్టేషన్ బయట ఒక్క బండీగాని, రిక్షాగాని లేదు. దగ్గరలో ఒక్క హోటలయినా లేదు."

"దానికి రైల్వేశాఖవారు బాధ్యులెలా అవుతారమ్మా?" - డి లా.

"వాటిని దృష్టిలో పెట్టుకుని స్టేషన్ మాస్టరుగారు వ్యవహరించి వుంటే ప్రయాణీకులకి ఇంతటి అసౌకర్యం కలిగే పని చెయ్యరని ఆవిడ భావం."

కోర్టులలోని భాషే వేరని మా అమ్మ మొదటే గ్రహించింది. భావాలేమిటో తెలియనట్టే ఎనో వివరణలతో మాట్లాడుతుంటారు. అలాగే మామూలు వాళ్ళకి చిక్కు తెచ్చిపెట్టే ప్రశ్నతోనూ మాట్లాడతారు. అది ఏ సమస్యని పరిష్కరిస్తుంది? అన్నది ఈ రెండో కోవకి చెందినదే. మా అమ్మ చాలా తెలివైనది గనుక దాని వల్ల రైళ్ళు ఆలస్యంగా రావడాలూ, తప్పిపోవడాలూ తప్పుతాయా, ప్రయాణీకుల ఇబ్బందులు తప్పుతాయా?" అని అర్థం చేసుకోగలిగింది. అయితే అంతేకాదు. ఆ ప్రశ్నలో ఇంకా వుంది. అది క్రమేపీ తెలిసింది.

అంచేత వాళ్ళ భాష వాళ్ళకి అవసరమైనదే అని కూడా గ్రహించింది.

డి లా. తన అతి బలమైన ఒకే ఒక్క వాదనని చెయ్యడం మొదలుపెట్టేడు.

"ఇంతకీ ఇంతటి అసౌకర్యం కలిగించిన ఈ పనిఏమిటో కోర్టువారు పరిశీలించవలసివుంది. ఈ స్టేషన్ మాస్టరుగారు సకాలానికి రైలుని వదలక మే రైలు బయలుదేరే స్టేషన్నించి రైలుని ఎంత మాత్రం ఆలస్యంగా పంపడానికి వీలులేదని ఒక రూలు వుంది. దానిని ఈ సందర్భంలో కోర్టువారి దృష్టికి తెస్తున్నాను. చట్టరీత్యా నేరంకాని పనిమీద - గమనించండి యువర్ ఆనర్ - చట్టరీత్యా నేరంకాని పనిమీద వచ్చిన ఫిర్యాదుని ఆధారం చేసుకుని నడుస్తున్న ఈ దర్యాప్తు కేసు పట్ల నాకెంతయినా ఆక్షేపణ వుంది."

జడ్జీగారు దాన్ని నోట్ చేస్తున్నామన్నారు.

"అందుకే ఇంతటి దర్యాప్తు కేసు అయింది ఇది. చట్టరీత్యా నేరం అయిన పనినే ఒక వ్యక్తి చేసివుంటే ఆయనను


# ఋణం దొరుకును

రు. 20,000 లేదా ఆపైన భవనములు, భూములు, షాపులు, పరిశ్రమలు, మిల్లు, థియేటర్, ప్రైవేట్ లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఓనర్‌షిప్ ప్లాటులు, వగైరాల సెక్యూరిటీపై సులభ వాయిదాలు, న్యాయమైన వడ్డీపై లభించును వ్రాయండి లేదా సంప్రదించండి:—

**SUPREME CORPORATION (BANKERS)**

F-15 "EVEREST" 7 th FLOOR, NEAR FAMOUS CIN
LABORATORY TARDEO ROAD, BOMBAY-400 034
TELEPHONE : 393126



మే 1978 బహుమతులు గెలుపొందినవారు

శ్రీ ఎస్. ఎ. అశరాజా, మద్రాసు, శ్రీ పంచనన్‌దాస్ కలకత్తా ఎంట్రీ ఫీజు లేదు

బహుమతులు : వాచ్, కెమెరా, టేప్‌రికార్డర్, రికార్డుప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ (చిట్ పద్ధతిపై ఏదైనా ఒక బహుమతి మా అభీష్టంపై) కన్సొలేషన్ లేక మూడవ బహుమతి : అమెరికన్ డిజైన్ లేక అద్దు సిల్క్ ప్రింటెడ్ చీర 60 రూపాయలకు ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం న్యాయమైనది మరియు చట్టబద్ధమైనది. మరియు ముఖ్యమైన షరతు లేకపోతే ఇందులో పాత్ర వహించవద్దు.

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

సహాయమునకు 27

నిబంధనలు : తెల్లకాగితంపై 6 నుండి 14 వరకు అంకెలని ఒకసారి మాత్రమే వాడి ఎటుకూడినా మొత్తం 30 వచ్చునట్లుగా వేయవలయును 2. బహుమతి గెలిచినవారికి పోస్టేజి, ప్యాకింగ్ ఫీజు చెల్లించుటకు తెలియపర్చబడును. 3 ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 4. మొదటగా మా ఆఫీసుకు చేరిన మొదటి ఎంట్రీకు స్పెషల్ బహుమతి ఇవ్వబడును. 5. ఎంట్రీలు హిందీ, ఇంగ్లీషులో మాత్రమే పంపాలి వివాదములు అలీఘర్ జ్యూరిస్ డిక్షన్‌లోనే.

ఆఖరి పోస్టింగ్ తేది : 23-7-78

ATLAS TEXTILES (AJWV-30) P. B. No. 95, Aligarh-202001.

శిక్షించడంతో సరిపోయేది గదా" అంటూ స్టేషన్ మాష్టరుగారిని కొన్ని ప్రశ్నలడిగేసు ప్రాసిక్యూటరు

ఆయన జవాబిచ్చేరు.

అవును తరుచుగా ఇలా జరిగేమాట వాస్తవమే. పైరైలు సకాలానికి వస్తే దిగువ రైలు బయలు రడానికి మూడు నిముషాల వ్యవధి ఉంటుంది. అంటే చక్కగా అందుతుంది. ఆ రైలు కాస్త ఆలస్యమైనప్పుడల్లా ఇలాగే జరుగుతుంది.

అవును. ఆలస్యం అయినప్పుడు దిగువ రైలుని నిలిపి వుంచరు.

కారణాలు ఒకటికాదు అక్కడమారే ప్రయాణీకులు ఎక్కువమంది వుండరు. ఈ ఫిర్యాదు చెయబడిననాడే దురదృష్ట వశాత్తూ ఎక్కువమంది దిగబడిపోయేరు డ్రైవర్లు సకాలానికి తమ రైలుని వదలక పోతే వూరుకోరు. ఆ లైనుమీద వున్న స్టేషన్ మాష్టర్ల పట్టుదలకూడావుంది. అది షిఫ్ట్ మారే సమయం ఇంక ఆ లైనుమీదకి వెళ్ళవలసినది అదొక్కటే రైలు దాన్ని కొద్ది సేపయినా నిలపడానికి తమ స్టేషన్ సిబ్బందికూడా సుముఖత చూపించదు.

తనకు వ్యక్తిగతంగా ఆ రైలుని నిలప డానికి అభ్యంతరం ఏమీలేదు. ఆ మాట కొస్తే తను డ్యూటీ విరమించిన తర్వాత కూడా చాలాసేపు స్టేషన్‌లోనే వుంటాడు.

ఆయన మాట్లాడుతుంటే మా అమ్మకి ఆయనమీద జాలి కలగడం మొదలు పెట్టింది.

రైళ్ళ రాకపోకల పర్యవేక్షణాధికారిని ప్రశ్నించరు ఆయనకి కోర్టు కొత్తకాదులా వుంది. చాలా శాంతంగా తన ఇంట్లో డ్రాయింగ్‌రూంలో కూర్చున్నట్టు కూర్చు న్నారు.

ఈ విషయం అదివరకు తనదాకా రాలేదన్నారు. రైలు బయలుదేరే వేళని ఇంకొంచెం ముందుకి జరపడం గురించి అంటే ఎనాలుగున్నరో చెయ్యడం గురించి ఆలోచించలేము. కారణం మరేమీ లేదు. అనివాయితీగా వస్తున్న దేని విష యంలోనూ మార్పు చెయ్యాలని తనకు పెద్దగా అనిపించదు.

రాత మూలకమైన ఫిర్యాదు ఏదీ తనకి అదివరకు రాలేదనీ, రాతమూలకంగా రాని వాటి విషయంలో పై అధికారులకి నివే దించడం తనకి అలవాటులేదనీ చెప్పేరు స్టేషన్ మాస్టరుగారు. వాళ్ళని ఇబ్బంది పెట్టినట్టు అవుతుందనే ఏదో ఒకలా తనే సద్దుకుపోతూ వుంటాడు.

"ఆ రైలు బయలుదేరే వేళలో మార్పు చెయ్యవలసిన అవసరం గురించి మీరు తప్పకుండా పైకి రాయవలసింది" అన్నారు జడ్జి.

"నిజమే. అని తన పొరపాటుని అంగీకరించేరు మా తాతగారు.

"పోనీ రైళ్ళని ఎక్కువ చేస్తేనో" అన్నారు డి.లా.

"ఆ సూచన ఇలాటి సందర్భంలో చెయ్యవలసినదికాదు" అన్నారు ప్రాసి క్యూటరు.

"కాకపోతేనేం వారికి సావకాశంవుంటే చేసారు," అన్నారు డి.లా. ఆ వున్నతాధి కారివైపు చూస్తూ అదేదో ఆయన ప్రైవేటు వ్యాపారం అయినట్టు. ఆయన పాపం లొక్కుడు. ఎలాగో ఒకలాగ రాజీ కుదురు

*మీ అబ్బాయి చదువు- ఉజ్వల భవిష్యత్తు- త్వరపడండి!*
*గవర్నమెంటు అడ్మిషను పరీక్షలు పాసై స్కాలర్‌షిప్‌తో చదువు!*

షరా : షెడ్యూలు జాతుల వారికి డిఫెన్స్ సర్వీసులో వున్న వారికి ప్రత్యేక రిజర్వేషన్లు

హైదరాబాద్, ఋషివాలీ, పబ్లిక్ స్కూల్సు, తాడికొండ, సర్వేల్లి, హిందూపూర్ రెసిడెన్షియల్ స్కూల్స్ డెహరాడూన్ మిలటరీ కాలేజీ- ప్రవేశ పరీక్షలకు వెంటనే చేర్చండి.

*స్థాపితము : 1962* | *ఫోన్ : 22084*

## శ్రీ విద్యా విహార
## (ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)

రింగు రోడ్, లలితానందనగర్,
నవభారత్ గెస్ట్‌హౌస్ దగ్గర, గుంటూరు-6.

పట్టణ వాతావరణమునకు దూరముగా ప్రశాంత వాతావరణము. బాల బాలికలకు ఇంటివలె చక్కని హాస్టలు వసతి కలదు

ఇంకనూ నర్సరీ నుండి 10వ తరగతి వరకు

ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో బోధన

స్థానికులకు స్కూలుబస్సు సౌకర్యము కలదు.

వివరములకు వెంటనే ఉచిత ప్రాస్పెక్టస్‌కై వ్రాయండి.

ప్రిన్సిపాల్
యం. వి. పూర్ణచంద్రరావు, B. A. B. T.

డైరెక్టర్
యం. వి. రామకృష్ణారావు

SAVITA

తుం నుకునే తరహా మనిషి అలాటివాళ్ళు ఉన్నతాధికారులని పెద్ద పెద్ద వ్యాపారస్తులని గౌరవించినట్టు గౌరవిస్తారు.

ఆ ఉన్నతాధికారి కొన్ని అంకెలని చెప్పడం మొదలుపెట్టేరు.

మా అమ్మకి ఏమి అర్థం కాలేదు. మరో రైలుని వెయ్యడం అసాధ్యం అని తెలిసింది.

ప్రయాణీకులకి జరిగిన అసౌకర్యానికి మా తాతగారి బాధ్యత ఉండాలని ధృవపరుస్తూ ప్రాసిక్యూటర్ చాలా గట్టిగా వాదించేరు. ఈ వాదనలో మా అమ్మ అర్జీ ప్రస్తావన చాలా వచ్చింది.

తరుచుగా తను వాదించవల్సినది ఏమీ లేదన్నట్టు కూర్చుంటున్నారు డిఫెన్సు లాయరు అలా కూర్చున్నప్పుడు అప్పుడప్పుడు ఏదో తోచి మధ్యలో కలగజేసుకుని మాట్లాడినట్టు ఏదో అడుగుతున్నారు.

ఎవరు ఏ సూచన చేసినా దానికి ఎవరో ఒకరు ఏదో ఒక అభ్యంతరాన్ని. సబబైన దాన్నే తెలియజేస్తున్నందువల్ల కేసు అంతగా ముందుకి వెళ్ళడంలేదు.

మధ్యలో ఒకసారి డి.లా "ఇదంతా చట్టంలోనిదేనా?" అని సవినయంగానే ప్రశ్నించేరు.

"ఈ ప్రశ్నని మేం లెక్కలేనన్నిసార్లు వింటూ వుంటాం కోర్టులలో.

లా స్వభావం గురించి లా లోనించే ఉదాహరిస్తూ చెప్పేరు ప్రాసిక్యూటరు.

"చటం చాలా విపులంగా వుంటుంది. కష్ట సుఖాలు తెలిసిన పెద్ద మనుషులు సానుభూతితో అన్నీ పరిశీలించి మాట్లాడుతున్నట్టు ఉంటుంది. అంతేగాని సూత్రప్రాయంగా నియమాల్ని. శిక్షల్నీ వల్లించదు. ఇలా వల్లిస్తున్నట్టు వుంటుందేమో అన్నది సామాన్యులకి చట్టంపట్ల ఉన్న అపోహ. చట్టం సజీవమైనది."

పై లైనులోని సేషను మాస్టర్లని ప్రశ్నించేరు.

బ్రేక్ వేన్‌లో సామానులు వెయ్యడంలో కాస్త ఆలస్యం జరిగినా ఎవరైనా ప్రయాణీకులు బండి ఎక్కడంలో ఆలస్యం చేసుకుని గగ్గోలు పడుతున్నా. చంకలో పిల్లలతో. చేతిలో సామానులతో పరుగెత్తే స్త్రీలు కూడా ఉంటారు చూడండి. రైలుని కాస్త నిలపవచ్చునని, అరుదుగా గొలుసు లాగడం కూడా కద్దు అనీ వారు చెప్పేరు

మొత్తం మీగ ప్రయాణీకుల ఇబ్బందుల్ని గమనించినందువల్ల ఇలాటి ఆలస్యం జరుగుతున్నట్టు తెలిసింది.

ఇక్కడ సిబ్బంది సాధకబాధకాలని గమనించినందువల్ల ఒక అసౌకర్యం కలిగినట్టు.

రెండు సందర్భాలలోనూ గార్డులు అత్యధిక బాధితులని తేలింది. ఈలవేసూ. రంగు జండాలనో. దీపాలనో చూపిస్తూ. రైలు కదులుతున్నప్పుడు ఎక్కుతూ. మాటిమాటికి తొంగిచూస్తూ ఆట ఆడుకుంటున్నట్టు తన చిన్నతనంలో కనబడే వారట గార్డులు మా అమ్మకి.

వాళ్ళమీదా. ప్రయాణీకులు మొదలయిన వాళ్ళమీదా కూడా జాలే వేసింది ఆవిడకి.

విచారణని ఒక కొలిక్కి తెస్తూ "ఇక్కడ ఒక పరిస్థితిది తప్పు" అన్న అంశంమీద సుదీర్ఘంగా వాదించడం మొదలు పెట్టేరు ప్రాసిక్యూటరు. ఆ పరిస్థితి అలా వుండిపోవడానికి చాలామంది వ్యక్తుల బాధ్యతవుంది. తన అనుభవంలో తెలిసిన ప్రయాణీకుల ఇబ్బందులని గురించి కూడా ప్రస్తావించేరు ఆయన.

(ఇక్కడ జడ్జిగారు ఒకసారి తనకి ప్రయాణంలో కలిగిన అనుభవం ఏదో చెప్పేటప్పటికి మా మాతామహులూ మొదలయినవారు కూడా. ఆయనపట్ల ఆ మోదంతో అన్నట్టు తలొక సంగతీ చెప్పేరు. అలా చిన్న ఇష్టాగోష్టి తయారయింది. అప్పుడు మా అమ్మ కాస్త వింతగా చూసింది. కోర్టులలో ఇష్టాగోష్టులుండడం నాకు మామూలే.)

ప్రాసిక్యూటరు మాట్లాడుతూంటే చట్టం కల్పనా సాహిత్యంలా ఆసక్తికరంగానూ, చర్చిలలోని మతబోధనలలా కదిలించేదిగానూ కనబడింది. ఈ చట్టాలు ఏర్పరచడానికి పాపం. ఎవరెవరు ఎంత కష్టపడ్డారో అని వాళ్ళమీదా జాలి కలిగింది ఆవిడకి.

నిపుణత పెరగవలసిన అవసరం గురించీ ప్రజలలోకూడా క్రమశిక్షణ పెరగవలసిన ఆవసరం గురించీ మాట్లాడేరు ప్రాసిక్యూటరు.

ఆఖర్ని మళ్ళీ డిఫెన్సు లాయరు అడిగేరు: "ఈ కూలీ ఆ వేళంతా అలాగే ఉన్నాడా అమ్మా. లేక తర్వాతేమైనా మారి మీ పట్ల గౌరవంతో మసులుకున్నాడా?"

మా అమ్మ ఆశ్చర్యపోయింది. నిజమే. తర్వాత రైలు ఎక్కించేదాకా మంచిగా చూసేడు. అది ఈయన కెలా తెలుసు చెప్మా? అనుకుంది అది తెలియడంకాదులే ఎన్నో తెలిసినట్టే అడిగేడుకదా? అనుకు జవాబు చెప్పింది.

"ఏం? ఆ ప్రశ్న ఎందుకువేసేరు? కూలీ వల్ల ఆవిడకి కలిగిన బాధేదో తగ్గిందికనక ఫిర్యాదుని ఉపసంహరించుకోమనడానికి కాదుగదా?" అన్నారు ప్రాసిక్యూటరు నవ్వుతూ.

అందరూ. సద్భావంతోనే నవ్వేరు.

"ఏదో నా తాపత్రయం నాది." అని వూరుకున్నారు డి. లా.

* * *

నివేదిక రూపమైన తన తీర్పుని చదవడం మరి వారం రోజులకి వాయిదా వేసేరు జడ్జిగారు.

కేవలం ఒక హెచ్చరికతో మా తాతగారిని వదలిపేసేరు. ఆ రెండో రైలు వేళ అనుకూలంగా మార్చబడింది. ఒక పరిస్థితిది తప్పని న్యాయమూర్తి అంగీకరించేరు. అందుకు బాధ్యులయిన వాళ్ళందరికీ ఆఖరికి కూలీలకీ. ప్రజలకి కూడా తగు సలహాల నిచ్చేరు.

ఆ తీర్పులో "అంతరాత్మ" "ధర్మ నిర్వహణ" "పైన మనని కనిపెట్టిచూసే దేవుడున్నాడు" లాటి మాటలు వుండడం చూసేక మా అమ్మకి ఆఖరికి ఆ జడ్జీగారి మీద కూడా జాలే కలిగింది.

ఈ కేసు వెయ్యడంద్వారా మా అమ్మకి పరోక్షమైన ప్రయోజనం - వివాహలాభం - కలిగిందన్న ఒక్క వాదనని చెసే అవకాశం డిఫెన్సు లాయరుకి రాలేదుగదా అని నవ్వుకుంటూ నేను ఆ కాగితాలు చదవడం పూర్తి చేసేను.

ఎంచేతంటే -

మా తల్లిదండ్రుల వివాహ ప్రసక్తి ఆ కేసులో ఉండగా రాదు. మరి ఆరు నెలలకి వచ్చింది. అప్పటికి మానాన్నగారి ఎమ్.ఏ. చదువు పూర్తయింది. ★

